## మహమూద్ ఖాన్ మరణం పార్టీకి తీరని లోటు

**– ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** ఇచ్చోడ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు మహమూద్ ఖాన్ అకాల మరణం పార్టీకి తీరని లోటని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం గుండెపోటుతో మృతి చెందిన మహమూద్ ఖాన్ కుటుంబాన్ని ఆదివారం బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేంద్రతో కలిసి ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మహమూద్ ఖాన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. బోథ్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర కిసాన్ సెల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచ్ శ్రీకాంత్ రెడ్డి, కుమరం కోటేష్, చౌహాన్ శేషారావు, నాయకులు కార్యకర్తలు తదిత రులు ఉన్నారు.

## హై మాక్స్ లైట్లు ప్రారంభం..



**వాస్తవ నేస్తం,బోథ్:** సోనాల గ్రామంలో అంబేద్కర్ భవన్ వద్ద ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో హైమాస్ లైట్ ప్రారంభించినట్లు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, కాలనీవాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెట్లపల్లి సదానందం, మాజీ వార్డ్ మెంబర్ జ్యోత్స్న, యువజన సంఘం అధ్యక్షులు ప్రవీణ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**వాస్తవ నేస్తం,బోథ్:** మండలంలోని కన్గుట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త లక్ష్మణ్, నానమ్మ అదే గ్రామానికి చెందిన ఆకుల రాజేందర్ తల్లి, బోథ్ మాజీ విడిసి చైర్మన్ గాజుల నందయ్య అల్లుడు ఈదపు రాములు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం అగ్ని ప్రమాదంలో గాయపడ్డ గొల్ల ఉషన్నను పలకరించి ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, బుచ్చన్న, స్వామి, సురేందర్, శ్రీధర్ రెడ్డి, ఎలుక రాజు, సదానంద్, ప్రశాంత్, రమణ గౌడ్, సుభాష్, రఫీ, చంద్ర మోహన్, నరేందర్, సోమన్న, సాగర్ రెడ్డి, శంకర్, బాబులాల్ తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ యూత్ ఫెస్టివల్'లో అభినందనలు అందుకున్న కౌఠ(బి) యువకుడు



**వాస్తవ నేస్తం,బోథ్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్ లో జరుగుతున్న సౌత్ ఏషియా ఫీస్ కాన్ఫరెన్స్ ఇంటర్నేషనల్ యూత్ ఫేస్టివల్ లో బోథ్ మండలం కౌఠ బి గ్రామానికి చెందిన యువకుడు వెండి సోమేశ్వర్ ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రాముఖ్యత చాటుతూ తన ప్రసంగంతో పాటు తెలంగాణ రాష్ట్ర తరపున తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలను యువతి యువకులతో కలిసి మన కళ నైపుణ్యాలను ప్రదర్శించినందుకు గాను నేషనల్ యూత్ ప్రాజెక్ట్ తొమ్మిది రాష్ట్రల అధ్యక్షులు కన్నె యదమరాజు చేతుల మీదుగా వివేకానంద జయంతి వేడుకల్లో భాగంగా ప్రశంసలు అందుకున్నారు

# ఏవి ఆనాటి సంబరాలు

### దెబ్బతీస్తున్న కార్పొరేట్ కల్చర్.. తగ్గుతున్న ఆసక్తి..
### వినపడని పేర్లు.. పదాలు.. కనుమరుగవుతున్న సంక్రాంతి శోభ
### గ్రామాల్లో తప్ప పట్టణాల్లో కనిపించని పండుగ వాతావరణం

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్ బ్యూరో:** సంక్రాంతి వచ్చిందే తుమ్మెద... సరదాలు తెచ్చిందే తుమ్మెద.. సంక్రాంతి అనగానే మనందరికీ గుర్తు కొచ్చేవి హరి దాసు సంకీర్తనలు.. గంగిరెద్దులు. భోగిమంటలు... బొమ్మల కొలువు.. పట్టు పరికిణీల సింగరాలతో రంగులద్దే రంగవల్లికలు... చిరునవ్వులు చిందిస్తూ భోగిపళ్ళు పోసుకునే చంటి చిన్నారులు... భం భం.. భం.. జంగం దేవరా.. బుడబుక్కలోల్లు.. చెక్క భజనలు.. పగటి వేషగాళ్ళు.. ఎడ్ల పందేలు.. కోడి పందేలు.. గాలిపటాల రెపరెపలు.. పండగలలో సంక్రాంతి ప్రధానమైనవి.. పల్లె అందాలను ఆరబోసి ఇలాంటి సంప్రదాయాలు ఈ ఆధునిక సమాజంలో అంతగా కానరావడంలేదు. ఈ మకర సంక్రాంతి అసలు మూడు రోజుల పండగ భోగి.. సంక్రాంతి.. కనుమ.. సంక్రాంతి పండుగ పై "వాస్తవ నేస్తం" ప్రత్యేక కథనం...



**భోగి పండుగ...**

ధనుర్మాసం 30 రోజుల్లో గోదాదేవి, శ్రీరంగనాథున్ని రోజుకు ఒక పాశురంతో శ్రోత పఠనం చేసి సకల భోగాలను స్వామి వారి నుంచి పొందినది ఈరోజే. కాబట్టి భోగి అంటారు. దేవతలకు దీపపు వెలుగుని చూపడం కోసం భోగి మంటలు వేస్తారని ప్రతీతి.

**మకర సంక్రాంతి...**

పండిన పంట చేతి కొచ్చి రైతుల ఇండ్లు కళకళలాడుతుంటాయి. ఈరోజు ప్రత్యేకించి సంక్రాంతి లక్ష్మికి విశేషంగా పూజలు చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో కొత్త కోడల్ని ధాన్యం పై నడిపిస్తారు. మకర సంక్రాంతిని తిల సంక్రాంతి అని కూడా అంటారు. ఈరోజు నువ్వులతో కూడిన తీపి తింటే శని దోషం ఉండదని తెలంగాణ ముత్తైదువుల నమ్మకం. "నువ్వులు తిని నూరేళ్లు బతుకు బిడ్డ", "తీపి తిని తియ్యగా మాట్లాడు బిడ్డ" అని పెద్దలు పెద్ద మనసు తో దీవిస్తారు. ప్రాంతీయతను బట్టి సంక్రాంతిని పంటల పండుగని, ముగ్గుల పండుగని, ఆమని పండుగని, అల్లుళ్ళ పండుగని, జానపద పండుగని ఇలా అనేక రకాలుగా పిలుస్తారు.

**ముగ్గుల పండుగ..**

సంక్రాంతికి మరో ముచ్చటైన పేరు ముగ్గుల పండుగ. సంక్రాంతి పండుగకు వారం రోజుల ముందు నుంచే రంగురంగు రంగవల్లికతో ప్రతి ఇల్లు కళకళ లాడుతుంటుంది. ఆధ్యాత్మికంగా చూస్తే ముగ్గు మధ్యలో గుడి ఉంటుంది. ఆకాశంలో అన్ని గ్రహాలకి ఆధార మైన సూర్యుడు మధ్యలోనే ఉంటాడు. అందుకే సూర్యునికి సంకేతంగా ఎర్రని కుంకుమతో నింపు తారు మహిళలు.

**హరి హరి నారాయణ...**

ధనుర్మాసం నెల రోజుల్లో వేకువనే నగర సంకీర్తనలు చేస్తూ వచ్చే హరిదాసు అసలు ముఖం అందరు చూసేది ఈ సంక్రాంతి రోజే. చేతిలో చిరుతలు, నెత్తిన తల పాగా, దానిపై గుమ్మడికాయ ఆకారంలో ఉన్న పాత్ర నుదుటన బొట్టు, చేతికి కంకణం, తులసి పూసల మాలలు, కాళ్ళకి పావు కోళ్లతో ప్రత్యేకమైన శైలిలో ఉండే హరిదాసును ఇల్లాలు తప్ప ఎవరు చూడలేరు. హరిలో రంగహరి అనే ఈ పాటలు ఇందుకు సంకేతం..

**డూ... డూ బసవన్న..**

డోలు, సన్నాయి వాయిద్యాలతో మువ్వురం పై రంగు రంగుల బట్టలతో కొమ్ములకు కుచ్చు తోరణాలు.. మెడలో గంటలతో అందంగా అలంకరించబడిన ఎద్దుని ప్రతి ఇంటి ముంగిట నిలబడతారు. "అయ్యగారికి దండం పెట్టు".. "అమ్మగారికి దండం పెట్టు".. ముక్కాలి పీఠ మీద కాలు పెట్టించి ఆడిస్తారు. గంగిరెద్దులవారు అంటే ఇష్టపడని వారుండరు.

**గాలి పటాలు...**

గాలిపటాలు ఎగిరేయడం ఒకప్పుడు గ్రామీణ ప్రజల క్రీడగా ఉండేది. పిల్లలు.. పెద్దలు ఇండ్ల పైన, డాబాల పైన గాలిపటాలు ఎవరు వేస్తారు. "పద పదవే వయ్యారి గాలి పటమా" అంటే ఎగిరేయడం కూడా ఒక కళే. ఆకాశానికి ఎగిరిన గాలి పటాలు పట్టపగలు నక్షత్రాల్లా కనిపిస్తాయి.

**జంగం దేవరా...**

భం.. భం.. భం.. భం.. జంగం దేవర అంటూ శంఖారావం చేస్తూ చేతిలో గంట వాయిస్తూ ప్రతి ఇంటి ముందు బిక్షాటన చేసే వారిని చూస్తే పిల్లలు జడ్చుకుంటారు. పెద్ద కలపాగ, నుదుటన పెద్ద బొట్టు, చేతిలో గంట.. ప్రత్యేకమైన శబ్దం చేస్తూ జంగం దేవర తిరుగుతూ ఉంటారు.

**పగటి వేషగాళ్లు...**

ప్రతి పల్లెలోనూ పగటివేషగాళ్లు అనేక రూపాల్లో దర్శనమిస్తారు వినాయకుడు, శివుడు, పార్వతి, గంగమ్మ, సీతారాములు, ఆంజనేయులు ఇలా మనకు పురాణాల్లో కనిపించే అనేక పాత్రలకు ప్రతి రూపాలుగా వేషదారణలతో పాటలు పాడుతూ వీధుల్లో తిరుగుతుంటారు. ఊరి పెద్దలు, పెత్తందార్లు వీరుని ఘనంగా సత్కరిస్తారు.

**కనుమ...**

కనుమ నాడు కాకి అయిన ఇల్లు వదలదని పెద్దలు అంటారు. ఈరోజు తమ తమ వంశంలో మరణించిన



పెద్దలని పేరు పేరునా తలుచుకొని గారెలు, నువ్వులు పిండాల్ని భక్ష్యాలుగా చేసి నివేదిస్తారు. ఇవి తినడా నికి కాకులు వస్తాయి. కాకులు శ్రాద్ధ కర్మలకు సంకే తం. కనుమ పశువులకు చాలా ప్రాధాన్యతమిచ్చే దినం. ఎంతో కష్టపడి మనకి పాడి పంటలను ఇచ్చే పశువులను పూజించడం మన ఆచారం. "పాలిచ్చే పశువులకు పసుపు, కుంకుమ.. పనిచేసే బసవుడికి పత్రి పుష్పం" అని కవి గారు ఊరికే అన్నారా.. పండుగ విశిష్టత, ప్రాముఖ్యతను కాపాడానికి వివిధ పాఠశాలలో అవగాహన కల్పిస్తూ పాటుపడటం.. కృషి చేయడం.. శుభపరిణామని చెప్పుకోవచ్చు.

# ఘన్ పూర్'లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

### ప్రారంభోత్సవ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆడే గజేందర్





**వాస్తవ నేస్తం,బోథ్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బోథ్ మండలం ఘన్పూర్ గ్రామంలో జాగృతి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీల ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ హాజరై కబడ్డీ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉత్సాహపరచడానికి నాయకులు క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడారు. రెండురోజుల పాటు జరిగే ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి 30 టీంలు పాల్గొననున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ బద్దం పోత రెడ్డి, నాయకులు సద్దాం, బలరాం జాదవ్, అంకుష్, శ్రీధర్ ముండే, సత్యనారాయణ నాయక్, బాబూరావు, కొమ్రంభీమ్ యూత్, సేవాలల్ యూత్, క్రాంతి కిరణ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుడు యువతకు స్ఫూర్తి ప్రధాత

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు






**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** వివేకానందుడు నేటి తరం యువతకు స్ఫూర్తి ప్రధాత అని బీజేపీ నాయకులు కొనియాడారు. మండల కేంద్రమైన ఇచ్చోడలోని బిజెపి కార్యాలయంలో ఆదివారం స్వామి వివేకా నందడి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. లేవండి.. మేల్కోండి.. ఎంత మాత్రమూ నిద్రించవద్దు.. అంటూ జాతిని జాగృతం చేశాడని నాయకులు పేర్కొన్నారు. అన్ని కష్టాలను తొలగించుకునే శక్తి మీ అందరిలోనూ ఉంది అంటూ మానవుల శక్తి గురించి బోధించిన గొప్ప వ్యక్తి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తహారి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భీమ్ రెడ్డి, కార్య దర్శి మాధవ్ రావ్, నాయ కులు కృష్ణ కుమార్, పెం దురు తులసి, పోశెట్టి, మల్లేశ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

**స్వామి వివేకానంద స్ఫూర్తితోనే.. ఏకల్ ఫౌండేషన్**

ఇచ్చోడ మండలంలోని గేర్జం గ్రామంలో ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో స్వామి వివేకా నంద 162వ జయంతిని ఆది వారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏకల్ అభియాన్ అంచల్ కార్యాలయ ప్రముఖ్ ఉడుగుల అభిలాష్ మాట్లాడుతూ.. పేదవాడు చదువుకు చేరువ కాకపోతే, చదువే పేదవాడి చెంతకు వెళ్లాలి' అనే స్వామి వివేకానంద సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని ఏకల్ పాఠశాలలు నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు . అనంతరం విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంచ్ ప్రముఖ్ బొంగురాల పుష్ప లత, మాతాజీ కొట్నాక్ రేణుక విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో



స్వామి వివేకానంద జయంతి ఇచ్చోడ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు..

మండల కేంద్రంలోని శిశు మందిర్ పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుని కి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల కార్యదర్శి శ్రీ దెవర్ల సంతోష్ మాట్లాడుతూ.. భారతీయ తత్వవేత్త స్వామి వివేకానంద భారత దేశ హిందుత్వాన్ని, ప్రపంచ వ్యాప్తంగా పాశ్చాత్య దేశాలకు పరిచయం చేసిన ఘనత ఆయనది అని అన్నారు. వివేకానంద చెప్పినట్టు ఇనప కండరాలు,ఉక్కు నరాలు కలిగిన యువత ఈ దేశానికి అవసరమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వట్ పట్వార్ సంతోష్,ప్రధాన ఆచార్యులు మరాఠీ సంతోష్ కుమార్, ఆచార్యులు ఉషారాణి, గాయత్రి,కావ్య పాల్గొన్నారు.

**దేవాపూర్'లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు..**

**వాస్తవ నేస్తం,తలమడుగు:** మండలంలోని దేవాపూర్ గ్రామంలో ఆదివారం బీజేపీ యువమోర్చ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ యువమోర్చ మండల అధ్యక్షుడు దాతాజీ కిరణ్ మాట్లాడుతూ.. భారత జాతిని మేల్కొల్పిన వైతాళికులు హైందవ ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచాగ్రాన నిలిపిన ధార్మికులు స్వామి వివేకానంద అని అన్నారు.

కాయం నిండా దేశభక్తిని నింపుకొని, కర్మాచరణమే ధ్యేయంగా నడిచిన చైతన్య శీలి దేశమే దేహంగా జీవించిన మహర్షి తన వాగ్ధాటితో ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకున్న దేవర్షి స్వామి వివేకానంద అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కిషన్ మోర్చ అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్, శానం శ్రీనివాస్, రేగుల మోహన్, పోతుగంటి అశోక్, సీపతి నగేష్,పడిగేలా రోహిత్ రెడ్డి, మహేందర్, నరేష్, ప్రవీణ్, వినోద్, నరేష్, రామన్న, విష్ణు విలాస్ బీజేపీ నాయకులు, దేవాపూర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

**యువత వివేకానంద స్ఫూర్తితో ముందుకెళ్లాలి..**

**వాస్తవ నేస్తం,బోథ్:** వివేకానంద జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు నిర్వహించారు. వివేకానంద చిత్ర పటానికి పూలమాలాలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు బోరే రవీందర్ మాట్లాడుతు.. స్వామి వివేకానంద చేసినటువంటి సేవా కార్యక్రమాలు, చికాగో సమావేశంలో భారతదేశ ఖ్యాతిని సాంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకెళ్ళని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# మంచు కొండల్లో బోథ్ ఎమ్మెల్యే ఫ్లెక్సీ

వాస్తవ నేస్తం,బోథ్: హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని మనాలిలో బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఫ్లెక్సీ ని నేరడిగొండ యువకులు ప్రదర్శించారు. బోథ్ నియోజకవర్గ లోని నేరగొండ యువకులు మనాలి వెళ్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, అదేవిధంగా ఎమ్మెల్యే పై అభిమానంతో మంచు కొండల్లో ఎమ్మెల్యే ఫ్లెక్సీ ని ప్రదర్శించినట్లు చేసినట్లు వారు తెలిపారు.

## ఎమ్మెల్యే చొరవతో గుబిడి రోడ్డు మరమ్మతులు



**వాస్తవ నేస్తం,భీంపూర్:** బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక శ్రద్ధతో సరిహద్దు గుబిడీ రోడ్డు మరమ్మత్తు పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. భీంపూర్ మండల సరిహద్దు గుబిడి నుంచి కరంజి(టి) వరకు 8 కిలోమీటర్ల రోడ్డు అద్వానంగా ఉండడంతో ఆ గ్రామానికి ఆర్టీసీ బస్సులు వెయ్యడం లేదు. ఈ కష్టాలను గుబిడి వాసులు ఎమ్మెల్యేలకు విన్నవించగా ఆయన వెంటనే స్పందించారు.. త్వరలో బీటి రోడ్డు పనులు కూడా ప్రారంభం అవుతాయని తెలిపారు. బస్సు సౌకర్యం కోసం ఎమ్మెల్యే ఆర్టీసీ డీఎంతో కూడా మాట్లాడారని గుబిడి వాసులు తెలిపారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాక్టర్ బైక్ ఢీ.. ఒకరు మృతి



**వాస్తవనేస్తం,కోటగిరి:** ట్రాక్టర్ బైక్ ఢీకొని నా సంఘటన పోతంగల్ మండలం జిల్లపల్లి రోడ్డు వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం సాయంత్రం ఎదురెదురుగా వస్తున్న ట్రక్టర్ బైక్ ఢీకొనడంతో ఎత్తోండ గ్రామానికి చెందిన వారు బైక్ పై వెళ్తున్న యాదవ్ (45 ) క్షేత్రగాతుల్ని స్థానికులు అంబులెన్స్'లో తరలిస్తుండగ యాదవ్ మృతి చెందాడు. అతని భార్య ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



**వాస్తవ నేస్తంపోతంగల్:** పోతంగల్ మండలకేంద్రంలోని ఒక వృద్ధురాలు వేణు బాయి మరణించడంతో అంత్యక్రియల నిమిత్తం సామజిక సేవకర్త సీతాలే రమేష్ తన స్నేహితుల సహకారంతో 21000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని సామాజిక సేవ చేయాలన్నారు.

# రెండు దశాబ్దాల తరువాత...

## ఒకేచోట పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** ఎక్కడో పుట్టి... ఎక్కడో పెరిగి... ఇక్కడే కలిశామని చదువలమ్మ చెట్టు నీడ లో.. అంటూ రెండు దశాబ్దాల తరువాత 2003-04 బ్యాచ్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కు చెందిన 10 వ తరగతి విద్యార్థులు ఆదివారం ఒకే చోట కలుసుకున్నారు. బోరిగామలోని గోపిడి వెంకట్ రాం రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జడ్పీ సెకండరీ పాఠశాల దీనికి వేదికైంది. ఒకరినొకరు పరిచయం చేసుకుని, మధుర స్మృతులను నెమరేసుకున్నారు. అనంతరం చదువు చెప్పిన గురువులను శాలువలతో ఘనంగా సత్కరించారు. తారతమ్యాలు లేని లేత వయస్సులో చదువుతూ స్నేహితులైన వారంతా పదో తరగతి పూర్తికా గానే ఉన్నత చదువుల కోసం ఎటు వారు అటు విడిపోయి 21 ఏళ్లకు మళ్లీ కలుసు కోవడం మధురానుభూతిగా ఉందని విద్యార్థులు అన్నారు. ఉన్నత చదువులు చదివి కొంతమంది ఉద్యోగాల్లో, మరికొంత మంది వ్యాపారాలు చేస్తూ జీవితంలో స్థిరపడ్డారు. వారంతా ఒకేచోట కలుసుకుని చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. చదువు నేర్పిన గురువులు మోహన్ రావ్, శశిధర్ రెడ్డి, రామ్ రెడ్డి, భరత్ కుమార్, దేవీదాస్, రామేశ్వర్, అంబాజీ, గంగాధర్, శ్రీనివాస్, అంజలి ని శాలువలతో విద్యార్థులు ఘనంగా సన్మానించారు.




Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com